GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

GSTIN-NO : 36FKPSI308PIZX
Cell : 8919710365
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
epaper:tmedia.net.in YouTube
టి మీడియా ఆన్లైన్ సర్వీస్ & నూస్ ఏజెన్సీ
మీరు ఉన్న దగ్గర నుండే సేవలకోసం కాల్ చేయండి : 8500515365
➤ కేంద్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ, స్వదేశి విద్య కోసం ఇచ్చే ఆర్థిక సహాయాల దరఖాస్తులు ప్రాసెసింగ్
➤ ఎమ్మెల్సీ ఓటు, జనరల్ ఓటు నమోదు కోసం
➤ లేబర్ డిపార్ట్మెంట్ లైసెన్స్ అప్లికేషన్ ప్రాసెసింగ్
➤ కేంద్ర ప్రభుత్వ నిబంధనలతో డిజిటల్ మీడియా నిర్వహణ కోసం
➤ ప్రభుత్వ పథకాలు ఇతర కాంపిటేటివ్ పరీక్షల దరఖాస్తులు ప్రాసెసింగ్ తదితర ఆన్లైన్ సర్వీస్‌లు

సంపుటి : 6 | సంచిక : 201 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : మార్చి 06-2024 | పేజీలు : 3

గులాబీకి ఆపరేషన్ ముళ్ళు

బీఆర్ఎస్ క్యాడర్‌ను టార్గెట్ చేస్తున్న జాతీయ పార్టీలు

టి మీడియా, మార్చి 5, హైదరాబాద్:

ఒకప్పుడు రెండు జాతీయ పార్టీలను ఉక్కిరి బిక్కిరి చేసిన గులాబీ పార్టీకి ఇప్పుడు రెండు వైపులా ముళ్ళు గుచ్చుకుంటున్నాయి. ఆ రెండు పార్టీలు ఇప్పుడు బీఆర్ఎస్?ను టార్గెట్ చేసి క్యాడర్?కు గాలం వేస్తున్నాయి. నేతలను కాపాడుకోవడమే ఇప్పుడు గులాబీ పార్టీకి పెద్ద టాస్క్?గా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో ప్రతిపక్షాలను అతలాకుతలం చేసింది. 2014లో మొదటిసారి అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీని తెలంగాణలో మటుమాయం చేసింది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నుంచి కూడా మెజారిటీ ఎమ్మెల్యేలను పార్టీలో కలుపుకుంది.ఒకప్పుడు రెండు జాతీయ పార్టీలను ఉక్కిరి బిక్కిరి చేసిన గులాబీ పార్టీకి ఇప్పుడు రెండు వైపులా ముళ్ళు గుచ్చుకుంటున్నాయి. ఆ రెండు పార్టీలు ఇప్పుడు బీఆర్ఎస్?ను టార్గెట్ చేసి క్యాడర్?కు గాలం వేస్తున్నాయి. నేతలను కాపాడుకోవడమే ఇప్పుడు గులాబీ పార్టీకి పెద్ద టాస్క్?గా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో ప్రతిపక్షాలను అతలాకుతలం చేసింది. 2014లో మొదటిసారి అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీని తెలంగాణలో మటుమాయం చేసింది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నుంచి కూడా



మెజారిటీ ఎమ్మెల్యేలను పార్టీలో కలుపుకుంది. అంతేకాదు కమ్యూనిస్టు పార్టీల నుంచి కూడా చేరికలను ప్రోత్సహించింది. ఇక 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 87 సీట్లతో తిరుగులేని మెజారిటీ వచ్చినా.. మళ్లీ కారు డోర్లు ఓపెన్ చేసి ఇతర పార్టీల కేడర్ను కిక్కిరిసిపోయేలా నింపుకుంది.కాంగ్రెస్?కి ప్రధాన ప్రతిపక్ష హోదా లేకుండా చేసింది. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. రెండు జాతీయ పార్టీలు చేసే ఆపరేషన్ ఆకర్షణకు బిఆర్ఎస్ పార్టీ దెబ్బతింటుంది. ఇప్పటికే పార్టీకి సంబంధించిన ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు రెండు పార్టీలో చేరిపోయారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరగా.. పోతుగంటి రాములు, బీబీ పాటిల్ ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు బిజెపిలో చేరారు. పార్టీ సీనియర్ లీడర్ బొంతు రామ్మోహన్, జడ్పీ చైర్మన్లు, తీగల అనిత రెడ్డి సునీత మహేందర్ రెడ్డి, మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, డిప్యూటీ మోతే శ్రీలత, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, తీగల కృష్ణారెడ్డి ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్?లో చేరిన నేతల లిస్ట్ పెద్దగానే ఉంది.మరోవైపు బిజెపి కూడా బీఆర్ఎస్?ను భారీగానే దెబ్బతీస్తోంది.. చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, మాజీ మంత్రి మల్లారెడ్డి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, వీరంతా బిజెపిలో చేరుతున్నారని ప్రచారం పెద్ద ఎత్తున నడుస్తుంది. మరి కొంతమంది నేతలను కూడా బిజెపి ఆహ్వానిస్తున్నట్లు సమాచారం. ఇక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్.. ఇప్పటికే ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలతోపాటు మరికొందరికి పార్టీ కండువా కప్పే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తుంది. బిజెపి కాంగ్రెస్ పార్టీలకు సరైన అభ్యర్థులు లేక తమ నేతలను పార్టీలో చేర్చుకొని టికెట్లు ఇస్తుందని బీఆర్ఎస్ బయటకి చెప్పుకుంటున్నా.. అంతర్గతంగా మాత్రం భవిష్యత్తులో జరగబోయే నష్టంపై ఆందోళన చెందుతుంది. ఇక పార్టీలో కొంతమంది నేతలు గత పదేళ్లుగా మనం చేసిన పని ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలు చేస్తున్నాయని కామెంట్స్ కూడా చేస్తున్నారు. ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్ లోకి వచ్చినవారు అధికారం పోగానే వెళ్ళిపోతున్నారని బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు.

ఎస్ఐబి లో ప్రణీత్‌రావు సామ్రాజ్యాన్ని ఏర్పాటు

-ప్రతిపక్ష నాయకుల ఫోన్ లు ట్యాప్
-వెలుగులోకి సంచలన విషయాలు

టీ మీడియా, మార్చి 5,హైదరాబాద్ : తెలంగాణ లో డీఎస్పీగా పనిచేస్తున్న ప్రణీత్ రావు ను సస్పెండ్ చేస్తూ డిజిపి ఉత్తర్వులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో కీలకంగా వ్యవహరించిన ప్రణీత్ రావు సస్పెన్షన్ వెనుక సంచలన అంశాలు దాగి ఉన్నాయి. పోలీస్ శాఖకు ఇంటెలిజెన్స్ వ్యవస్థ అత్యంత కీలకం. అలాంటి ఇంటలిజెన్స్ వ్యవస్థ అయిన ఎస్ ఐ బి లో డీఎస్పీగా పని చేశాడు ప్రణీత్ రావ్. ఎస్ ఐ బి లో ఒక సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసి పలువురు సిబ్బందిని తన టీమ్ గా నియమించుకొని ప్రతిపక్ష నాయకుల ఫోన్ లు ట్యాప్ చేశాడు.. డేటా ఆనాలసిస్ పేరుతో ఎస్ ఐ బి కార్యాలయంలోని ఒక రూమ్ మొత్తాన్ని తన అధీనంలోకి తీసుకొని ఫోన్ ట్యాపింగ్ చేస్తూ వచ్చాడు.. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పలువురు కీలక నేతలు బండి సంజయ్, కిషన్ రెడ్డి లాంటి నేతల ఫోన్లను టాప్ చేసినట్టు స్పష్టమైన ఆధారాలు బయటపడ్డాయి.ఎస్ఐబీ కార్యాలయంలో ఉన్న లాగర్ రూమ్ లో ఉన్న డేటా మొత్తాన్ని ప్రభుత్వం మారగానే ప్రణీత్ రావు చెరిపేశారు. ఈ లాగర్ రూమ్ లో ఏ ఏ లీడర్ కు సంబంధించిన ఫోన్లు ఎన్నిసార్లు ట్యాప్ చేశారో, ఏ సమయాల్లో ట్యప్ చేశారో వంటి వివరాలు అందులో దాగి ఉండేవి. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఎస్ ఐ బి కార్యాలయంలో ఉన్న ఈ రికార్డులను అన్నిటిని ధ్వంసం చేశాడు ప్రణీత్ రావు. కార్యాలయంలో ఉన్న సీసీ కెమెరాలు స్విచ్ ఆఫ్ చేసి మరి రికార్డులను తొలగించాడు. సాధారణంగా ఈ రికార్డులు మొత్తం కూడా హార్డ్ డిస్కో స్టోర్ చేసి ఉన్నాయి. ఆ హార్డ్ డిస్క్ ధ్వంసంతోపాటు లాప్టాప్ లో ఉన్న వివరాలను సైతం ప్రణీత్ రావ్ తొలగించాడు. తాను చేసే పని ఎక్కడ సీసీ కెమెరాలు రికార్డు కాకుండా ఉండేందుకు ఒక ఎలక్ట్రిషన్ సహాయం తీసుకున్నాడు.సీసీ కెమెరాలు ఆఫ్ చేసి, హార్డ్ డిస్క్ లో ఉన్న డేటా మొత్తాన్ని ధ్వంసం చేశాడు. ఈ విధంగా మొత్తం 42 హార్డ్ డిస్కును ప్రణీత్ రావు ధ్వంసం చేసినట్టు ఆధారాలు బయటపడ్డాయి. ఈ వ్యవహారం పైనే అతడిని తక్షణమే సస్పెండ్ చేస్తూ డిజిపి కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ప్రణీత్ రావ్ పోస్టింగ్ పైనా అనేక వివాదాలు చుట్టుముట్టాయి. 2007 బ్యాచ్ ఎస్ఐగా ఉన్న ప్రణీత్ కు అనది కాలంలోనే డిఎస్పీగా ప్రమోషన్ వచ్చిన విధానం పైన కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి.. ఎస్ఐగా ఉద్యోగం వచ్చిన అనతి కాలంలోనే డీఎస్పీ గా ఆక్సిలరీ ప్రమోషన్ పొందటం ఆశమాశి వ్యవహారం కాదంటున్నారు అధికారులు.. 2007లో ఎస్సైగా ఉద్యోగం వచ్చిన తర్వాత ఎక్కువ కాలం నల్గొండ జిల్లాలోని ప్రణీత్రావు పనిచేసినట్టు రికార్డ్స్ ఉన్నాయి.

రూల్ ప్రకారం సీఐగా ఉద్యోగం వచ్చినప్పటికీ ఏడాది తిరిగేలోపే డిఎస్పీగా ఆక్సిలరీ ప్రమోషన్ను పొందాడు. గత ప్రభుత్వ హయాంలో ప్రభాకర్ రావు ఇంటెలిజెన్స్ చీఫ్ గా బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ప్రణీత్ రావు ఎస్ఐబి లో చేరాడు. మావోయిస్టులకు సంబంధించిన ఆపరేషన్స్ లో పాల్గొనడంలో కీలక పాత్ర పోషించాడనిఆయనకురివార్డులు కూడా ఇచ్చారు. దీంతో ఆక్సిలరీ ప్రమోషన్ ను ప్రణీత్రావుకు కట్టబెట్టింది గత ప్రభుత్వం. ఫోన్ ట్యాపింగ్‌తో పాటు ఆయన పోస్టింగ్ పైన వివాదం రాజుకున్న నేపథ్యంలో ప్రణీత్ రావు పై శాఖపరమైన చర్యలు తీసుకుంటూ అతన్ని వెంటనే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్టు డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా డిసిఆర్బిలో ప్రణీత్ రావ్ పనిచేస్తున్నాడు. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లరాదని జారీ చేశారు.

'ఆర్థిక అభివృద్ధిలో దేశం కొత్త అధ్యాయం'..

పటాన్ చెరు సభలో ప్రధాని మోదీ..

టి మీడియా, మార్చి 5, హైదరాబాద్:

తెలంగాణలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈరోజు ప్రధాని మోదీ సంగారెడ్డి జిల్లాలో పర్యటించారు. అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం పటాన్?చెరులో ఏర్పాటు చేసిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగసభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి హాజరయ్యారు. మోదీ అభివృద్ధిపై కీలక విషయాలు ప్రసంగించారు. మోదీ గ్యారెంటీ అంటే.. మోదీ ఏం చెబితే అది చేసి చూపిస్తామన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామని చెప్పారు. విదేశాల్లో మనవాళ్లు చాలమంది ఉన్నారు. అందుకు తాను గర్విస్తున్నట్లు తెలిపారు. భారత్ ను ప్రపంచ దేశాల్లో సరికొత్త శిఖరాలకు చేర్చాలన్నారు. ప్రపంచానికి భారత్ ఒక ఆశాకిరణంగా ఉందన్నారు. దేశ అర్థిక అభివృద్ధిలో కొత్త అధ్యయనం లిఖించామన్నారు. తెలంగాణలో బీజేపీకి ఆదరణ పెరుగుతోందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం అర్టికల్ 370 అమలు చేసి చూపించామన్నారు. దీనిపై సినిమా కూడా తీశారన్నారు. ప్రస్తుతం జమ్మూ కాశ్మీర్ లో ప్రజలు హాయిగా జీవిస్తున్నారని

తెలిపారు. నాకైతే దేశమే ముఖ్యం.. కొందరు కుటుంబ వాదాన్ని ప్రోత్సహిస్తున్నారన్నారు. కుటుంబ వాదం వల్ల దేశానికి తీరని నష్టమని, ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందన్నారు. కుటుంబ పాలనపై తాను విమర్శలు చేస్తే తనపై విమర్శలు ఎక్కుపెడుతున్నారన్నారు. నాకు అసలు కుటుంబమే లేదని విమర్శిస్తున్నారని తెలిపారు. కానీ దేశంలోని 140 కోట్ల మంది తన కుటుంబమేనని చెప్పారు.దేశంలో ఒక వర్గం నల్లధనంతో తమకు, తమ కుటుంబ సభ్యులకు మంచి విలాసవంతమైన ఇళ్లు కట్టించారని విమర్శించారు. కానీ మోదీ మాత్రం దేశంలోని నాలుగు కోట్ల కుటుంబాలకు ఇళ్లు కట్టించి ఇచ్చారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. ప్రపంచం గర్వించదగ్గ రీతిలో అయోధ్య రామ మందిరాన్ని నిర్మించామన్నారు. ఇండి కూటమికి ఇది అర్థం కావడంలేదని చురకలంటించారు. ఈ వేదికపై నుంచి మాట ఇస్తున్నా.. రాసిపెట్టుకోండి.. తెలంగాణను అభివృద్ధి చేస్తా.. మిమ్మల్ని తలదించుకోనివ్వనని పేర్కొన్నారు. మీ ప్రేమను నేను ఎప్పటికీ మరువలేనని.. ఇచ్చిన ప్రతి మాటను బీజేపీ సర్కార్ నిలబెట్టుకుంటుందని తెలిపారు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక దేశంగా మనం నిలుస్తున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికోసం వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు తీసుకొచ్చామన్నారు. తాను ఇప్పటి వరకు సొంత ఇల్లు కూడా నిర్మించుకోలేదని తెలిపారు. తనకు ఇచ్చిన బహుమతులను వేలం వేసి ప్రజలకు సేవలందించడం కోసం వినియోగిస్తున్నానన్నారు. తమ ప్రభుత్వం అందించిన పథకాల్లో ఎక్కువ శాతం లబ్ధి పొందింది మహిళలేనని పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గ అభ్యుదయం కోసం పాటుపడుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకే గూటి పక్షులు అంటూ ఆరోపించారు ప్రధాని మోదీ. రెండు పార్టీలు పరస్పరం విమర్శించుకుంటున్నాయంటూ కీలక వ్యాక్యలు చేశారు.

మోడీ పర్యటనతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

-తమ్మినేని వీరభద్రం

టీ మీడియా, మార్చి 5,హైదరాబాద్: ఆదిలాబాద్, సంగారెడ్డి జిల్లాలలో నిన్న, ఈరోజు ప్రధాని మోడీ పర్యటనలో అభివృద్ధి అంశాల ప్రస్తావన కంటే ఎన్నికల ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చారని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ విమర్శిస్తున్నది. ఇది ఎన్నికల సభ కాదంటూనే "400 సీట్లు" ,"బీజేపీకే అందరి మద్దతు" అంటూ ప్రసంగం చేసారు. పైగా అయోధ్య రామమందిరానికి బంగారు తలుపులు, ధ్వజస్థంభం తెలంగాణ నుంచే వచ్చాయని, రాముడి ఆశీర్వాదం ఈ రాష్ట్ర ప్రజలపై ఉంటుందని తన హౌదాను మరిచి ఆలయ ధర్మకర్తలా మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధికి ఎంతో చేసామని మాట్లాడిన మోడీ, ఆదిలాబాద్ జిల్లా ప్రజలు సుదీర్ఘ కాలంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పరిశ్రమను పున:ప్రారంభించాలని, ఆదిలాబాద్ నుండి ఆర్మూర్ వరకు రైల్వేలైన్ మంజూరు చేయాలని, జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని, ఆదివాసీలు అత్యధికంగా ఉండే ఈ జిల్లాకు ప్రత్యేకంగా గిరిజన యూనివర్సిటీని కేటాయించాలని, టెక్స్‌టైల్ పార్క్ కావాలని తదితరాలపై ఐక్య పోరాటాలు చేస్తున్న పట్టించుకోలేదు. సంగారెడ్డి జిల్లాలో అనేక పనులు పెండింగ్‌లో వున్నాయి. నిజాంపేట్–బీదర్ జాతీయ రహదారి, మెదక్ – సంగారెడ్డి రైల్వేలైను, జల్లాలో కేంద్రీయ విద్యాలయం, ట్రామాకేర్ ఏర్పాటు వంటి గురించి ప్రస్తావనే లేదు. ఈ అంశాలన్నీ తమ పరిధిలోనివే అయినప్పటికీ, వీటిపై పల్లెత్తు మాట కూడా ప్రధాని మాట్లాడలేదు. రాష్ట్ర విభజన హామీల అమలు నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. నదీజలాల వివాదాలు, రైల్వే కోచ్ ఏర్పాటు, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, రహదారుల నిర్మాణం లాంటి అనేక అంశాలు పెండింగ్‌లోనే ఉన్నాయి. దేశాభివృద్ధి తమతోనే సాధ్యమని చేసిన మోడీ ఊకదంపుడు ఉపన్యాసం రాబోయే పార్లమెంటు ఎన్నికల ప్రచారం కోసం తప్ప ఇక్కడ ఉపాధి కల్పనకు, అభివృద్ధికి తోడ్పడేది కాదు.

నాపై నమోదైన కేసుల వివరాలివ్వండి

రాష్ట్ర డిజిపి కి చంద్రబాబు లేఖ

టీ మీడియా, మార్చి 5, అమరావతి :

నామినేషన్ లో పొందుపరిచేందుకు తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని, 2019 తరువాత వివిధ జిల్లాల్లో తనపై పోలీసులు పెట్టిన కేసుల వివరాలు తెలపాలని కోరుతూ %్రా% రాష్ట్ర డిజిపి కి తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం లేఖ రాశారు. " కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి అభ్యర్థి తమపై నమోదైన కేసుల వివరాలు నామినేషన్ సమయంలో అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. గత 5 ఏళ్ల కాలంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాపై పలు అక్రమ కేసులు బనాయించారు. ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న కారణంగా పోలీసు స్టేషన్లలో, వివిధ ఏజెన్సీల ద్వారా కేసులు పెట్టారు. ఇలాంటి సందర్భాల్లో సంబంధిత ఏజెన్సీలు, అధికారులు నాపై పెట్టిన కేసుల విషయంలో తనకు సమాచారం ఇవ్వలేదు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా పనిచేస్తున్న నాపై 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. నామినేషన్ దాఖలు చేయడానికి ఎన్నికల అభ్యర్థులు తమపై ఎక్కడ ఏ కేసు ఉందనే వివరాలు తెలియజేయాల్సి ఉంది. ఏ క్షణలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగా ఈ వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. వ్యక్తిగతంగా నేను ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి సమాచారం పొందడం అనేది ఆచరణ సాధ్యం కాదు. కాబట్టి మీ కార్యాలయం ద్వారా కేసుల విషయంలో సమాచారం ఇవ్వాలని కోరుతున్నాను. " అని రాష్ట్ర డీజీపీతో పాటు అన్ని జిల్లాల ఎస్పీలకు, ఎసిబి, సిఐడి విభాగాలకు కూడా చంద్రబాబు నాయుడు లేఖ పంపారు.

కాంగ్రెస్, బీజేపీతో... తెలంగాణకు ముప్పు

-అందుకే బీఆర్ఎస్‌తో కలిసిఎన్నికల్లో పోటీ
-బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

టీ మీడియా, మార్చి 5,హైదరాబాద్ : కాంగ్రెస్, బీజేపీతో తెలంగాణకు ముప్పు ఉందని, అందుకే బీఆర్ఎస్‌తో కలిసి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సమావేశం ముగిసిన అనంతరం ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్‌ను కలిసినందుకు ఆనందంగా ఉంది. సెక్యులరిజం ప్రమాదంలో ఉన్నది. ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుంది. రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు కూడా కుట్ర చేస్తోంది. లౌకికత్వాన్ని నిరంతరం కాపాడిన కేసీఆర్‌తో కలిసి.. ఈ రాష్ట్రాన్ని కాపాడుకుంటాం. మాయావతి ఆశీస్సులతో ముందుకు వెళ్తాం. కాంగ్రెస్, బీజేపీ పార్టీల ముప్పు నుంచి తెలంగాణను కాపాడేందుకు బీఆర్ఎస్‌తో కలిసి పని చేయాలని నిర్ణయించాం. తప్పకుండా సీట్ల సర్దుబాటు చేసుకుని తర్వాత కార్యాచరణ ప్రకటిస్తాం. మాయావతితో కూడా తప్పకుండా మాట్లాడుతారు కేసీఆర్. తెలంగాణ ప్రజల జీవితాలను మారుస్తుంది ఈ స్నేహం. బహుజన వర్గాల జీవితాలు తప్పకుండా బాగుపడుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలలు అవుతోంది. ఈ ప్రభుత్వం పట్ల నిరుద్యోగులు సంతోషంగా లేరు. నిరుద్యోగులు రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి ఉంది. ఐకమత్యంగా ఉంటాం. తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తారని మాకు నమ్మకం ఉంది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

తమ్ముడిని నరికి చంపిన అన్న

టీ మీడియా, మార్చి 5,సిద్దిపేట :జిల్లా కోహెడ మండలం వింజపల్లి గ్రామంలో తమ్ముడిని గొడ్డలితో నరికి చంపిన ఘటన ఈరోజు మధ్యాహ్నం చోటుచేసుకుంది. మధ్యాహ్న సమయంలో వ్యవసాయ భూమి వద్ద కొమ్ముల తిరుపతిరెడ్డి కొమ్ముల శ్రీనివాస్ రెడ్డి అనే ఇద్దరు అన్నదమ్ముల మధ్యన సాగు నీటి వివాదం చెలరేగడంతో తన సొంత తమ్ముడైన కొమ్మల శ్రీనివాస్ రెడ్డి (40) నీ పక్కనే ఉన్న గొడ్డలి తీసుకుని దాడి చేశాడు. మెడపై బలమైన గాయం కావడంతో శ్రీనివాస్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. రక్తపు మడుగులో పడి ఉన్న అతన్ని చూసి నిందితుడు పరారైనట్లు సమాచారం. మృతుడి శ్రీనివాస్ రెడ్డికి భార్య ఒక కూతురు కుమారుడు ఉన్నారు. ఒకే ఇంట్లో నివసిస్తున్న ఇద్దరు సోదరులకు గత కొద్ది రోజుల నుండి వ్యవసాయ భూమి వద్ద తగాదాలు న్నట్లు తెలిసింది. ఇద్దరి వ్యవసాయ భూమికి ఒకే సాగునీటి బావి ఉండటం మోటర్ సౌకర్యం ఒకటిగా ఉండటం వల్ల తరచూ వివాదం తల ఎత్తుతుందని అలాగే గట్ల ప్రక్కన ఉన్న చెట్లను ఇటీవల తిరుపతి రెడ్డి అమ్ముకున్నాడని శ్రీనివాస్ రెడ్డి గొడవ చేయటంతో వివాదం ముదిరినట్లుతెలిసింది. దీంతో ఈ సంఘటన చోటు చేసుకున్నట్లుగా భావిస్తున్నా రు. సంఘటన స్థలాన్ని ఏసిపి వాసాల సతీష్,సీఐ కిరణ్ కుమార్ ఎస్సై తిరుపతిలో సందర్శించి వివరాలు సేకరించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి వివరించారు.

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..

భారతీయులకు అడ్వైజరీ జారీ చేసిన కేంద్రం

టీ మీడియా, మార్చి 5, ఇజ్రాయెల్ :

ఇజ్రాయెల్-హమాస్ మధ్య యుద్ధం ఐదునెలలకుపైగా కొనసాగుతున్నది. ఈ యుద్ధానికి ఆగే సూచనలు ఏమాత్రం కనిపించడం లేదు. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లో ఉంటున్న భారతీయులకు భారత ప్రభుత్వం అడ్వైజరీని జారీ చేసింది. సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరింది. ఇజ్రాయెల్ - లెబనాన్ సరిహద్దుల్లో నిర్వహించిన క్షిపణి దాడిలో ఓ భారతీయుడు మృతి చెందగా.. ఇద్దరికి గాయాలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో భారత ప్రభుత్వం ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయుల భద్రతను దృష్టిలో పెట్టుకొని అడ్వైజరీని జారీ చేసింది. ఇజ్రాయెల్‌లో ఉంటున్న భారతీయ పౌరులు.. ముఖ్యంగా ఉత్తర, దక్షిణ సరిహద్దు ప్రాంతాల్లో ఉంటున్న వారంతా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం సూచించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ అధికారులతో సంప్రదింపులు జరిపి.. భద్రత కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికల్లో హింసను సహించేది లేదు..

సీఈసీ రాజీవ్ కుమార్

టీ మీడియా, మార్చి 5, పశ్చిమ బెంగాల్ :

ఎన్నికల్లో హింసను సహించేది లేదని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హింసను నిరోధించేందుకు ఎన్నికల సంఘం సీ విజిల్ పేరుతో అప్లికేషన్‌ను ప్రారంభించబోతుందన్నారు. సీ-విజిల్ అంటే సివిలియన్ టూ విజిలెంట్ అని అర్థమన్నారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, హింస రహితంగా ఎన్నికలను నిర్వహించడమే ఎన్నికల సంఘం ప్రధాన లక్ష్యమని రాజీవ్ కుమార్ అన్నారు. ఎన్నికల్లో భయాందోళనలకు, బెదిరింపులకు తావు లేదని, అధికారుల పక్షపాత వైఖరిని సహించబోమన్నారు. బెంగాల్‌లో తగిన సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన సీ విజిల్ అప్లికేషన్ ఫీచర్స్ వివరాలను వివరించారు. ఎన్నికలకు ఎలాంటి అక్రమాలకు, హింసకు సిద్ధమైతే, వినియోగదారులు ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేస్తారన్నారు. 100 నిమిషాల్లో బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఏ అభ్యర్థికైనా క్రిమినల్ నేపథ్యం ఉంటే.. ఈ యాప్ ద్వారా అభ్యర్థిని గుర్తించవచ్చని చీఫ్ తెలిపారు. రాజకీయ పార్టీలు కూడా తమ వెబ్‌సైట్లతో పాటు పత్రికల ద్వారా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల కోసం కేవలం మహిళలు మాత్రమే నిర్వహించనున్నారని.. ఆ ఎన్నికల కేంద్రాల వద్ద మహిళా భద్రతా బలగాలను మోహరిస్తారన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాలు పూర్తిగా దివ్యాంగులతో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తాము ఎవరికీ తక్కువ కాదని నిరూపించేందుకే ఉదాహరణగా నిలుస్తారన్నారు. అయితే, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన సన్నాహకాలను పరిశీలించేందుకు బెంగాల్ బృందం సోమవారం పర్యటించింది. సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ ని మాత్రమే మోహరించాలని సమావేశంలో బీజేపీ కోరింది. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలంటే కేంద్ర బృందాలను మోహరించాలని విజ్ఞప్తి చేసింది.

హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్ లో అభివృద్ధి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

టీ మీడియా, మార్చి 5, విశాఖ :

రాష్ట్రంలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలోనే వ్యవసాయం రంగంలో ఏపీలో 70 శాతం వృద్ధి సాధించామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా నేడు ఆయన జీవీఎంసీ వీఎంఆర్డీఏకి చెందిన దాదాపు రూ. 1500 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం రాడిసన్ బ్లూ హోటల్ లో నిర్వహించి ఏపీ డెవలప్‌మెంట్ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సుకు రెండు వేల మందికి పైగా పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు.. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ, రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ ను కోల్పోయామని దాని ప్రభావం ఏపీపై ఎంతో ఉందని అన్నారు. తాము తీసుకుంటున్న చర్యల వల్ల . హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్‌లో అభివృద్ధి జరుగుతోందని సీఎం తెలిపారు. ఉత్పత్తి రంగంలో దేశంలో ఏపీ మెరుగ్గా ఉందని.. అభివృద్ధిలో? విశాఖ నగరం దూసుకెళ్తోందని తెలిపారు. రాయపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం పోర్టులు ఎంతో కీలకమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు హైదరాబాద్‌కే పరిమితమయ్యాయని తెలిపారు. ఏపీలో తలసరి ఆదాయం పెరిగిందంటూ . గత పదేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. డీబీటీ పద్ధతి ద్వారా నేరుగా లబ్ధిదారులకు నగదు అందజేస్తున్నామని అన్నారు. ఏపీలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వ కృషి చేస్తోందని చెప్పారు. వ్యవసాయానికి ఏపీలో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని.. సముద్రతీరంలో పోర్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏపీలో నిరుద్యోగం తగ్గిందని.. ఉపాధి అవకాశాల పెరిగాయని జగన్ చెప్పారు. వచ్చే ఎన్నికల అనంతరం వైజాగ్ నుంచే పాలన సాగిస్తానని జగన్ స్పష్టం చేశారు. మళ్లీ గెలిచి వచ్చాక వైజాగ్‌లోనే ప్రమాణ స్వీకారం చేస్తానని అన్నారు. విశాఖ అభివృద్ధికి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటానన్నారు.

ఇదేనా రేవంత్ రెడ్డి ప్రజా పాలన..

- **ఎమ్మెల్సీ కవిత ఫైర్**

టీ మీడియా, మార్చి 5, కామారెడ్డి :

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తిప్పారం గ్రామానికి చెందిన హర్యల వెంకట్ బోధన్ హాస్టల్‌లో జరిగిన చిన్న సంఘటనలో మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. హాస్టల్ వార్డెన్, వాచ్‌మెన్ లేకపోవడం వలన జరిగిన చిన్న సంఘటనలో ఒకరు చనిపోవడం ఎనిమిది మంది విద్యార్థులపై మర్డర్ కేసు నమోదైంది. మర్డర్ కేసు నమోదు కావడం వల్ల ఎనిమిది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కవిత మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత, పట్టింపులేని చర్యల వల్లనే ఈ సంఘటన జరిగింది అని కవిత ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై పడి ఏడ్చుడే తప్ప ఈ మూడు నెలల్లో ప్రజలకు చేసిందేమీ లేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల చావులు చూశామంటే, మళ్ళీ గత మూడు నెలల నుంచి చూస్తూనే ఉన్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు విద్యా శాఖకు మంత్రి లేకపోవడం మన దురదృష్టం. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా రివ్యూ నిర్వహించి పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అని కవిత నిలదీశారు. ఇప్పటికైనా గురుకుల పాఠశాలల్లో వాచ్‌మెన్ లేకపోతే ఒక పోలీస్ కానిస్టేబుల్‌ని నియమించాలని జిల్లా కలెక్టర్‌ను కోరామని కవిత తెలిపారు. విద్యార్థుల వరుస ఆత్మహత్యలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. భువనగిరిలో ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలు నిరసన తెలిపితే అరెస్ట్ చేస్తారా..? ఇదేనా కాంగ్రెస్ చెబుతున్న మార్పు. పిల్లలు చనిపోతున్న కూడా రాజకీయాలు చేస్తున్నారు అని కవిత మండిపడ్డారు.

యుపి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్‌పర్సన్ తొలగింపు

టీ మీడియా, మార్చి 5, న్యూఢిల్లీ :

పోలీసు పరీక్షల ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణల వేళ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యూపీ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్‌పర్సన్ రేణుకామిశ్రాను తొలగించింది. ఆమె స్థానంలో ఐపీఎస్ ఆఫీసర్ రాజీవ్ కృష్ణను నియమించింది. కాగా, గత నెల 17, 18 తేదీల్లో జరిగిన ఈ పరీక్షకు 48 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. అయితే ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలతో ఆదే నెల 24న ప్రభుత్వం ఆ పరీక్షను రద్దు చేసింది. ఆరు నెలల్లో తిరిగి నిర్వహిస్తామని వెల్లడించింది. అలాగే స్పెషల్ టాస్క్ ఫోర్స్ తో దర్యాప్తు చేయిస్తున్నట్లు తెలిపింది. బాధ్యులకు కఠినశిక్ష పడుతుందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే చైర్‌పర్సన్‌ను తొలగించినట్లు అధికారులు తెలిపారు.

మహంకాళీ అమ్మవారిని దర్శించుకున్న ప్రధాని మోదీ

టి మీడియా, మార్చి 5, సికింద్రాబాద్:



ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు ప్రధాని మోదీ. అమ్మవారికి మోదీ ప్రత్యేక పూజలు చేశారు. రాజ్‌భవన్ నుంచి బయలుదేరి సికింద్రాబాద్ వెళ్లిన ప్రధాని మోదీ అక్కడ మహంకాళి అమ్మవారిని దర్శించుకోనున్నారు. ప్రధానితో పాటు ముఖ్యులకు మాత్రమే ఆలయంలోకి అనుమతించారు. ఆలయం చుట్టు పక్కల ప్రాంతాల్లో భారీ భద్రత ఏర్పాటు చేశారు పోలీసులు. ఆలయ అర్చకులు ప్రధాని మోదీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనం తరువాత హారతి అందజేశారు. శాలువాతో ప్రధానిని సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి, వేద ఆశీర్వదం అందజేశారు. సికింద్రాబాద్ మహంకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న తర్వాత ప్రధాని మోదీ.. సంగారెడ్డి జిల్లాకు వెళ్లనున్నారు. ముందుగా బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్?లో సంగారెడ్డి చేరుకోనున్నారు. అక్కడ రూ. 9 వేల 21 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు వర్చువల్‌గా చేయబోతున్నారు. రూ. 1409 కోట్ల రూపాయలతో నిర్మించిన ఎన్ హెచ్ -161 నాందేడ్ అఖోలా నేషనల్ హైవేని జాతికి అంకితం చేయనున్నారు ప్రధాని మోదీ. సంగారెడ్డి యక్స్ రోడ్డు నుంచి మదీనగూడ వరకు రూ. 1298 కోట్ల రూపాయలతో ఎన్ హెచ్-65ని ఆరు లేన్లుగా విస్తరించే పనులకు ప్రధాని శంకుస్థాపన చేయబోతున్నారు. ఈ పర్యటన కోసం నిన్న ప్రధాని రాజ్ భవన్ లోనే బస చేశారు. ఆయన కోసం రాజ్ భవన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పటిష్టమైన భద్రత ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు పోలీసు ఉన్నతాధికారులు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న మాజీ కేంద్ర రైల్వే శాఖ మంత్రి

టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :

ఆత్మకూరు మండలంలో మల్లాపూర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ని మంగళవారం కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి దర్శించుకున్నారు. మల్లాపూర్ ఆంజనేయ స్వామి తన ఇష్టమైన దైవమని తను ఏ పని మొదలుపెట్టిన మొదటగా వచ్చి ఇక్కడ స్వామిని దర్శించుకోవడం తనకున్న అలవాటని అది తన అదృష్టంగా భావిస్తాను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా, నల్గొండ శ్రీనివాసులు, నియోజకవర్గం ఇంచార్జ్ తులసిరాజ్ యాదవ్, రామ లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, అజ్మ తుల్లా, గంగాధర్, షంషేర్, సాయి రాఘవ, రఘు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెక్కాడితే గాని డొక్కాడని ఎలక్ట్రికల్ వర్కర్ల జీవనం

టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :

రాష్ట్ర కార్మిక భవన నిర్మాణ ఎలక్ట్రికల్ వర్కర్స్ కష్టాలను ప్రభుత్వం గుర్తించి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరుకుంటున్నారు. ప్రతి ఇంటికి వెలుగునిచ్చే తమకు తమ జీవితంలో వెలుగులు నింపాలని ఆశపడుతున్నారు. నెలకు పది రోజులు పని ఉంటే మిగిలిన 20 రోజులు ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు రోజువారి అవసరాలు గడవడానికి కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని వారు ఆందోళన చెందారు. కొన్ని కొన్ని సందర్భాలలో పనిచేసే సమయంలో అనుకోకుండా కింద పడినప్పుడు తమ కాలు చేతులు ఇరుగుతాయని అలాంటి పరిస్థితుల్లో ఇంటికి పరిమితమై ఉండాల్సి వస్తుందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని సంవత్సరాలుగా తమ కష్టాలను విన్నవించుకుంటున్నప్పటికీ తమకు సరైన స్పందన ప్రభుత్వం దగ్గర నుంచి రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కమిటీ భవనం సొంత ఇల్లు, ఇంటికి పరిమితమైన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని ఎలక్ట్రికల్ వర్కర్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ వర్కర్స్ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, రవీందర్(చిన్న), నాగరాజ్ ,విష్ణు, రామకృష్ణ, జగదీష్, జహంగీర్, శివ, మహేష్, రాజు సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ యువ కేంద్ర అధ్వర్యంలో ఓటు అవగాహన కార్యక్రమం

టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రగతి ఐటిఐ కళాశాల నందు నెహ్రూ యువ కేంద్ర అధ్వర్యంలో విద్యార్థులకు ఓటు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎన్వైకేఎస్ వాలంటీర్ అభిలాష్ హౌదేకార్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి ఓటు వజ్రాయుధం. ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడికి ఓటు ఎంతో కీలకం. ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక. ప్రపంచ స్థితి గతులను మార్చే శక్తి ఓటుకు ఉంది. కానీ చాలామంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం,దేశం అభివృద్ధి చెంది మనం బాగు పడాలి అనే తాపత్రయం ఉండటమే కాదు. ఓటు ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో పరిస్థితి, స్వార్థ రాజకీయాల కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు ఎన్నికలలో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. నోటును ప్రజలకు పంచి బలహీనపరిచి, గెలుపును పటిష్టం చేసుకుంటున్నాయి అల జరగకుండా చూడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నది అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, క్లర్క్ మహిమ రాజు, స్టాఫ్ కిరణ్, మోహన్ , హర్షవినయ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ కి హైకోర్టులో చుక్కెదురు

టీ మీడియా, మార్చి 5, హైదరాబాద్ :

తెలంగాణ మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్‌కి హైకోర్టులో చుక్కెదురైంది. తనకు 4 ం 4 గన్ మెన్‌లను కేటాయించాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. తనకు ప్రాణ హాని ఉందని హైకోర్టులో శ్రీనివాస్ గౌడ్ పిటిషన్ వేశారు. శ్రీనివాస్ గౌడ్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఆయన అభ్యర్థనను హైకోర్టు నిరాకరించింది. ప్రతి ఒక్కరికి ఈ విధంగా కేటాయించడం సాధ్యం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. శ్రీనివాస్ గౌడ్‌కు గన్ మెన్‌లు అవసరమో లేదో తెలపాలని డీజీపీకి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు డీజీపీని ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు మార్చి 19 కి వాయిదా వేసింది.

యోగా ఉపాధ్యాయునికి బంగారు పతకం

టీ మీడియా, మార్చి 5, గోదావరిఖని:

ఆర్ ఎఫ్ సి ఎల్ లోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు, యోగ శిక్షకుడు ఉత్యం సంతోష్ బంగారు పతకం సాధించినట్లు ఆయన తెలిపారు. కాకా మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా సంతోష్ కు బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రతిభ కనబరిచిన తెలుగు ఉపాధ్యాయుని పాఠ శాల ప్రిన్సిపాల్ రవికాంత్,వైస్ ప్రిన్సిపాల్ స్రవంతి, డీన్ రమేష్, పిఈటి సత్యం, సంపత్ లు ప్రత్యేకంగా అభినందించారు.

డీకే శివకుమార్‌పై మనీల్యాండరింగ్ కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు

టీ మీడియా, మార్చి 5, న్యూఢిల్లీ :

కాంగ్రెస్ నేత, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్‌కు ఊరట లభించింది. డికె.శివకుమార్‌పై 2018లో దాఖలైన మనీలాండరింగ్ కేసును సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) 2019లో ఆయనను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఆ మరుసటి నెల ఢిల్లీ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. బిజెపి రాజకీయ ప్రతీకారంలో భాగంగా తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని, న్యాయవ్యవస్థపై తనకు విశ్వాసం ఉందని శివకుమార్ పేర్కొన్నారు. 2017లో కాంగ్రెస్ నేత, ఆయన సహాయకుల నివాసాలపై ఆదాయపు పన్ను శాఖ దాడుల అనంతరం ఇడి దర్యాప్తుచేసింది. ఈ దాడుల్లో సుమారు రూ. 300 కోట్ల విలువైన నగదును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ నగదు బిజెపితో ముడిపడి ఉందంటూ శివకుమార్ మండిపడ్డారు.

రాజకీయ కుట్రలో భాగంగానే వివేకా హత్య

- **అప్రూవర్ దస్తగిరి**

టీ మీడియా, మార్చి 5, కడప:



కడప జైలులో దేవిరెడ్డి చైతన్య రెడ్డి తనను ప్రలోభాలకు గురి చేయడం వాస్తవమని వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరి తెలిపారు. జైలులోని సీసీ ఫుటేజీ బయటకు తీయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో దస్తగిరి మాట్లాడారు. "రాజకీయ కుట్రలో భాగంగానే వివేకా హత్య జరిగింది. ఎంపీ టికెట్ కోసమే వివేకాను హతమార్చారు" అని దస్తగిరి మరోమారు స్పష్టం చేశారు. ."జైలు అధికారుల తీరుపై సీబీఐని ఆశ్రయిస్తా. కడప జైలులో ప్రలోభాలపై ఎస్పీ, సీబీఐ ఎస్పీకి లేఖ రాశా. జైలులో సీసీ కెమెరాలు పని చేసేలా చూసే బాధ్యత అధికారులదే. చైతన్య ప్రలోభాలపై మీడియాను ఆశ్రయించాలని నా భార్యకు చెప్పా. జైలులో జరిగిన విషయాలన్నింటినీ వివరించి కడప జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తా. జైలు అధికారులు నన్ను ప్రలోభాలకు గురి చేసేలా ప్రవర్తించారు. పులివెందుల కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి కూడా నా భార్యను బెదిరించారు. వివేకా హత్య చేయించిన వాళ్లే ఇప్పుడు నాపై బురద జల్లుతున్నారు" అని దస్తగిరి వెల్లడించారు.

ఘనంగా క్రీస్తు జ్యోతి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

- **విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి**
- **ఆటపాటలతో ఆకట్టుకున్న విద్యార్థులు**

టీ మీడియా, మార్చి 5, మహానంది:

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేలా కష్టపడి చదువుతూ తల్లితండ్రుల కలలను సాకారం చేయాలనీ పాఠశాల కరస్పాండెంట్ షిధిన్ శామ్యూల్ అన్నారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని క్రీస్తు జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 16 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జినా బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న, ఉన్నత స్థాయిలో ఉండాలన్న సరే ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటు, తల్లిదండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తోటి విద్యార్థుల కేరింతల నడుమ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జూరాల గ్రామంలో నూతన సిసి రోడ్

టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :

ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో పది లక్షల వ్యయంతో 172 మీటర్ల విస్తీర్ణంతో నూతనంగా సిసి రోడ్లు వేస్తున్నట్టు పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు ఎండి రహమతుల్లా తెలిపారు. నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీహరి ప్రతి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న అందులో భాగంగా ఆత్మకూరు మండలంలోని జూరాల గ్రామంలో కొత్తగా సిసి రోడ్లు వేయిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు రాయచూరు పరమేష్, నియోజకవర్గ ఇన్చార్జ్ తులసి రాజ్ యాదవ్,నల్గొండ శ్రీనివాసులు జూరాల గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైలులో అకస్మాత్తుగా మంటలు

- **కాలిబూడిదైన బోగి**

టి మీడియా, మార్చి 5,భూజీపేట:

రైల్వే స్టేషన్ యార్డులో అగ్నిప్రమాదం జరిగింది. మరమ్మత్తుల కోసం నిలిపి ఉన్న రైల్ బోగీ నుండి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో బోగీ కాలి బూడిదయ్యింది. ఈ ప్రమాదం కాజీపేట రైల్వే జంక్షన్?లో జరిగింది. మరమ్మత్తు కోసం ప్యాసింజర్ రైలును యార్డు పక్కన నిలిపారు. రైలు వెనుక బోగీలో అకస్మాత్తుగా పొగలు వ్యాపించాయి. ఆ పొగలను రైల్వే సిబ్బంది గమనిస్తున్న క్రమంలోనే ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటల్లో బోగి బూడిదయ్యింది. విషయం తెలిసిన వెంటనే రంగంలోకి దిగిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆ బోగీలో ఎవరూ లేకపవడంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి కారణాలపై రైల్వే అధికారులు, పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ కారణమా..? లేక ఎవరైనా ఆకతాయిలు ఆగివున్న రైలుకు నిప్పు పెట్టరా.? లేదా ఎవరైనా ప్రయాణికులు మండే స్వాభావం కలిగిన పరికరాలు రైలు బోగీలో వదిలారా.? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ బ్లడ్ సెంటర్లో రక్త నిల్వల కోరత

టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ లో రక్తం లేక గర్భిణీ స్త్రీలు డెలివరి సమయంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం 20 యూనిట్ల రక్తం కూడా లేకపోవడంతో చాలా ఇబ్బందులకు దారి తీస్తుంది. వచ్చేది వేసవి కాలం కాబట్టి ఇంకా రక్తనిల్వల కోరత అధికం అవుతుంది. అసలు రక్తనిల్వలు లేకపోవడానికి కారణాలు పలు స్వచ్ఛంద సంస్థలు, ఫౌండేషన్స్ ఉన్న కూడా ఎందుకు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం లేదు. ఒక్కప్పుడు ఈ స్వచ్ఛంద సంస్థలు,రక్తదాన శిబిరాలు నిర్వహించి 50 నుండి 70 యూనిట్ల రక్తాన్ని అందించేవారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్క క్యాంపు కూడా పెట్టకపోవడం ఆశ్చర్యనికి గురిచేస్తుంది. స్వచ్ఛంద సంస్థలకు, బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులకు మధ్య ఏదైనా సంఘటన జరిగింద అని ప్రజలు భావిస్తున్నారు.

గృహజ్యోతి జీరో విద్యుత్ బిల్లులు అందించిన ఏఈ ఖాసీం

టీ మీడియా, మార్చి 5, ధర్మారం :

మండలంలోని కొత్తూరు లో మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ జీరో బిల్లును అదికారి ఏఈ ఖాసీం, వినియోగదరులకు అందజేశారు. గ్రామస్తులు ఆనందంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భానోత్ రాజేశ్వరి-రాజేశం,మాజీ ఉప సర్పంచ్ సాగాలకొమురేషం, ఆకుల రాజేశం, కడారి తిరుపతి, నరేష్, గుడుగులమల్లేశం ,జూనియర్ లైన్ మెన్ ప్రకాష్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయం వద్ద బోర్వెల్ వేయించిన ప్రభుత్వ విప్

- కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

టీ మీడియా మార్చి 5, ధర్మారం :

ధర్మారం మండలం చింతలపల్లి గ్రామంలోని శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ భక్తులకు గుడి వద్ద నీటి సమస్య ఉన్నదని ఎమ్మెల్యే కు తెలియజేయగా వెంటనే స్పందించి భోర్ వెల్ వేయించారు. భక్తులకు మంచినీటి సౌకర్యం కోసం బోర్వెల్ వేయించిన లక్ష్మణ్ కుమార్ కు గ్రామస్తులు భక్తులు,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు,ధర్మారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నారా లక్ష్మణ్,సందనవేని భూమయ్య, కత్తెర్ల రమేష్.బుర్ర తిరుపతి, సంకరి మహేష్,కందునూరి పోచయ్య,నారా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

30 మద్యం బాటిల్లు స్వాధీనం

- సెబ్ సిఐ విశ్వనాథ రెడ్డి

టీ మీడియా, మార్చి 5, మహానంది:

మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన నాగమ్మ అనే మహిళ నుండి 30 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నట్లు నంద్యాల సెబ్ సి ఐ విశ్వనాథ రెడ్డి పేర్కొన్నారు. నాగమ్మ అనే మహిళ గత కొంతకాలం నుంచి బెల్ట్ షాపు నిర్వహిస్తూ మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు. మద్యం, సారా అక్రమ రవాణా క్రయవిక్రయాలకు సంబంధించి సమాచారం అందిస్తే, దాడులు నిర్వహిస్తామని, సమాచారం అందజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్న దేవేందర్ రాజు ముదిరాజ్

టీ మీడియా, మార్చి 5, పటాన్ చెరు :

పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించిన పటాన్చెరువు బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, పటాన్చెరు మాజీ సర్పంచ్, ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్, దేవేందర్ రాజు దేవాలయ నిర్మాణానికి తాను సానుకూలంగా ఉన్నట్లు, నిర్మాణానికి తన వంతు సాయం అందిస్తానని దేవేందర్ రాజు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ వార్డు సభ్యులు యాదగిరి పెంటయ్య, అనంతయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపి పెద్దమ్మతల్లి వైన్ షాప్ లో దొంగతనం

- 62800 నగదు, మందు బాటిల్ ల చోరీ

టీ మీడియా, మార్చి 5, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పరిధిలోని ఏరియా హాస్పిటల్ దారి సమీపంలో గల పెద్దమ్మ తల్లి వైన్ షాప్ ను అయిందాల సదయ్య ఉదయం 10:30 గంటలకు షాప్ ఓపెన్ చేసి చూసేసరికి పైరేకులు పగలగొట్టి ఉండడంతో దొంగలు పడ్డారని ఆర్కెపి పోలీసులకు ఫిర్యాదు చేశారు.దొంగలు ఎత్తుకెళ్లినవి 40 వేల రూపాయల నగదు,మందు బాటిల్లను ,ఒక రెడ్మీ సెల్ఫోన్ ఎత్తుకెళ్లినట్లు ఏఎస్సై శ్రీనివాస్ తెలిపారు. చోరీ జరిగిన సొత్తు విలువ సుమారు 62,800 ఉంటుందన్నారు.చోరీ జరిగిన వైన్ షాప్ ని మందమర్రి సిఐ శశిధర్, క్లూస్ టీమ్స్ పరిశీలించారు. రామకృష్ణాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై నూనె శ్రీనివాస్ తెలిపారు.

మాతృ సంస్థకు బదిలీపై వెళ్లిన భానుప్రసాద్ కు ఘన సన్మానం

టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సముదాయ కార్యాలయ భవనంలోని ఎస్సీ కార్పొరేషన్ లో పర్యవేక్షకునిగా పనిచేసిన గట్టుమీది భానుప్రసాద్ తన మాతృసంస్థ అయినటువంటి పంచాయతీరాజ్ శాఖకు బదిలీపై వనపర్తి జిల్లా పరిషత్ కార్యాలయానికి వెళ్లినందున ఐడిఓసి బిల్డింగులో మంగళవారం జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ.. కార్యాలయ విధులలో నిబద్ధతగా పనిచేయడమే కాకుండా భవనంలో జరిగే అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో ముందుండి కార్యక్రమాలను విజయవంతంగా పర్యవేక్షణ చేసేవాడని కొనియాడారు. ఈ సందర్భంగా గట్టుమీది భానుప్రసాద్ మాట్లాడుతూ ఇంతమంది జిల్లా అధికారుల సమక్షంలో సన్మానం పొందడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నా అని తెలిపారు. ఇట్టి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి జన్ను వెంకటరమణ, ఎస్సీ వెల్ఫేర్ అధికారి నుషిత, హార్టికల్చర్ అధికారి సురేష్, బీసీ సంక్షేమ సంఘం అధికారి సుబ్బారెడ్డి, ఎస్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా హైడ్రోజియాలజిస్ట్ యుగంధర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి, ఏపీడి నాగేంద్రం, విశ్వేశ్వర్ రెడ్డి, రషీద్, రహీం, రాగమని, రేణుక, రమేష్ అందరు కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష, జరిమానా

టీ మీడియా, మార్చి 5, మహానంది: మహానంది మండలం తిమ్మాపురం బస్టాండ్ వద్ద మద్యం సేవించి వాహనాన్ని అతివేగంగా నడుపుతూ, వానదారులకు ప్రజలకు ఆటంకం కలిగిస్తున్న ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష జరిమానా విధించారని ఎస్సై నాగేంద్రప్రసాద్ తెలిపారు. మంగళవారం ఎస్ఐ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. నంద్యాల టౌన్ కు చెందిన ఎమ్. గురు బాబు, ఎమ్.శ్రావణ్ అను ఇద్దరు వ్యక్తులు శుక్రవారం మద్యం సేవించి %ూ్రా 07 3జు% 8091 నెంబర్ గల వాహనం అతివేగంగా నడుపుతూ ,రోడ్డుకు అడ్డంగా నిలబెట్టి ప్రజలకు ఆటకం కలిగిస్తూ, భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, తిమ్మాపురం బస్టాండ్ వద్ద టీ కొట్టు నడిపే మద్దూరు. సుధాకర్ అనే వ్యక్తి, అబ్బిపురం గ్రామానికి చెందిన షేక్. మాబున్ని ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరచగా, నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఆ ఇద్దరు వ్యక్తులకు 20 రోజులు జైలు శిక్ష, 200 రూపాయలు జరిమానా విధించారని పేర్కొన్నారు.

ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి

ప్రకటించిన బాంబే హైకోర్టు

టీ మీడియా, మార్చి 5, ముంబై :

మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న కేసులో అరెస్టయ్యి నాగ్‌పూర్ జైల్లో జీవితఖైదు అనుభవిస్తున్న ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా ను బాంబే హైకోర్టు (నాగ్‌పుర్ బెంచ్) మంగళవారం నిర్దోషిగా ప్రకటించింది. ఈ కేసులో సాయిబాబాకు జీవితఖైదు విధిస్తూ సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు పక్కనపెట్టింది. ఈ కేసులో సాయిబాబాతోపాటు అరెస్టయిన మరో ఐదుగురిని కూడా న్యాయస్థానం నిర్దోషులుగా పేర్కొంది. నిందితులపై ఉన్న ఆరోపణలను రుజువు చేయడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని ధర్మాసనం తెలిపింది. అందువల్ల అభియోగాలను కొట్టివేస్తున్నట్లు వెల్లడించింది. కాగా, ఈ తీర్పుపై స్టే విధించాలని ప్రాసిక్యూషన్ కోరలేదు. అయితే దీనిపై మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. దేశంపై యుద్ధం చేస్తున్నారని, మావోయిస్టులతో సంబంధాలు కలిగివున్నారని ఆరోపిస్తూ 90% వైకల్యంతో వీల్‌ఛైర్‌కు పరిమితమైన సాయిబాబాను, మరో ఐదుగురిని 2014లో మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఈ కేసును నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ దర్యాప్తు చేసింది. ఈ కేసు విచారణ జరిపిన గడ్చిరోలి సెషన్స్ కోర్టు 2017లో నిందితులకు జీవితఖైదు విధించింది. అప్పటి నుంచి సాయిబాబా నాగ్‌పుర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు.

యువత జైశ్రీరాం నినాదాలు చేస్తూ ఆకలితో మరణించాలని మోదీ కోరుకుంటున్నారు

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

టీ మీడియా, మార్చి 5, మధ్యప్రదేశ్ :

ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం యువతను తప్పుదారి పట్టిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. యువతరం జై శ్రీరాం అని మాత్రమే నినాదాలు చేయాలని ఆపై ఆకలితో చనిపోవాలని ప్రధాని కోరుకుంటున్నారని దుయ్యబట్టారు. మధ్యప్రదేశ్‌లోని షాజపూర్‌లో భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా మంగళవారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ మోదీ లక్ష్యంగా రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. కుల గణన చేపడితేనే ప్రజలకు సామాజిక న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. తమ విధానం అదేనని, సామాజిక న్యాయం దిశగా విప్లవాత్మక చర్యగా కుల గణన చేపట్టి తీరుతామని అన్నారు. స్వాతంత్రోద్యమం, హరిత విప్లవం, డిజిటల్ విప్లవం ఏదైనా విప్లవాత్మక కార్యక్రమాలు కాంగ్రెస్‌తోనే సాధ్యమని రాహుల్ పేర్కొన్నారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం మన యువత వారి ఫోన్లకు అతుక్కుపోయి జై శ్రీరాం నినాదాలు చేస్తూ ఆకలితో మరణించాలని కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

అర్హులైన ప్రతీ లబ్ధిదారుల ఇంటికి లబ్ధి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

టీ మీడియా, మార్చి 5, నెలకొండ పల్లి :

అర్హులైన పేదలందరి గుమ్మాలకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేరుస్తామని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని ముజ్జుగూడెం గ్రామంలో రూ. 16 లక్షల వ్యయంతో నిర్మించనున్న పశువైద్యశాల నూతన భవన నిర్మాణ పనులకు, నేలకొండపల్లి మండల కేంద్రంలో రూ. 53.60 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శంఖుస్థాపన లు, తిరుమలపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల అభీష్టం మేరకు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల్లో 2 గ్యారంటీలు అమలు చేశామన్నారు. రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించినట్లు, ఇప్పటికి 18 కోట్ల ఆడబిడ్డలు ఉచిత ప్రయాణం చేశారన్నారు. పేదవారికి మెరుగైన వైద్యం కొరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షలు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. మూడు రోజుల క్రితం మరో రెండు హామీలు అమలుకు స్వీకారం చుట్టామన్నారు. పేదవారికి రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరంట్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తుల స్వీకరణ చేపట్టినప్పుడు లేనివారు, రికార్డులు తప్పుగా ఇచ్చిన వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని, వారి వారి పరిధిలోని ఎంపిడివో, మునిసిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన కౌంటర్లలో దరఖాస్తులు సమర్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తింపజేస్తామన్నారు. మార్చి 11న భద్రాచలం లో రాములవారి సన్నిధిలో మరో గ్యారెంటీని ముఖ్యమంత్రి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. మొదటి విడతగా ఇండ్ల స్థలాలున్న వారికి ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు చొప్పున నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. స్థానిక సమస్యలను వీలయినంత త్వరలో పరిష్కరించనున్నట్లు మంత్రి అన్నారు.

అనంతరం మంత్రి తిరుమలపురం గ్రామంలో భూక్యా భిక్షాలు, భూక్యా బాంగ్యా ఇండ్లకు వెళ్లి, గృహజ్యోతి క్రింద 200 యూనిట్ల ఉచిత కరెంట్ జీరో బిల్లు స్వయంగా తీసి, అందజేశారు. పథకం ఎలా ఉంది, సంతోషమేనా అని లబ్ధిదారులకు మంత్రి అడగగా, చాలా మంచి పథకమని, హర్షం వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, విద్యాశాఖ ఇఇ నాగశేషు, గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మా కన్నీళ్లు తుడవండి..

- సీఎం రేవంత్‌కు డీఎస్సీ 2008 బాధితులు విజ్ఞప్తి

టీ మీడియా, మార్చి 5, హైదరాబాద్ :

డీఎస్సీ 2008 బాధితులు ప్రజా భవన్‌కు భారీగా తరలివచ్చారు. తమకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలంటూ బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 300 మందికి పైగా అభ్యర్థులు తరలివచ్చారు. తమకు ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని, గతంలో సీఎం రేవంత్ రెడ్డి కూడా తమకు హామీ ఇచ్చారని బాధితులు గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలలలోపే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చి వారి జీవితాల్లో వెలుగు నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. డీఎస్సీ 2008కి చెందిన వెయ్యి మంది బాధితుల 15 ఏళ్ల కన్నీళ్లను తుడవాలని అభ్యర్థులు కోరారు. ఈ అంశంపై సీఎం రేవంత్ తక్షణమే స్పందించి తమకు న్యాయం చేయాలని వారు విన్నవించారు.

దోమల కోసం పెట్టిన పొగ..

- నిప్పు రవ్వతో గడ్డివాము దగ్ధం

టీ మీడియా, మార్చి 05, రేవల్లి:

వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని శానాయిపల్లి గ్రామంలో మంగళవారం 400 కట్టల గడ్డి వాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన కండె నాగయ్య అనే రైతు తన ఇంటి దగ్గర వరి గడ్డిని వామిలా పేర్చాడు. తెల్లవారుజామున పసువుల కొట్టంలో దోమల బారి నుండి పొగ కోసం నిప్పంటించాడు. కొంత సమయం తర్వాత తన భార్య పొగ మంట ఆరిపోయి ఉంటదిలే అనుకోని బూడిద ను ఎత్తి పెంట కుప్పలో వేసింది. దీంతో ప్రమాదవశాత్తు గాలికి నిప్పు రవ్వలు అంటుకొని పక్కనే ఉన్న వరి గడ్డి వాము పై పడటంతో మంటలు చెలరేగాయి. బాధితులు నీళ్లతో ఆర్పే ప్రయత్నం చేశారు. వెంటనే స్థానికులు మండల పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడంతో కానిస్టేబుల్ సత్యం నాగర్ కర్నూల్ జిల్లా ఫైర్ స్టేషన్ కు సమాచారం తెలియజేశారు. ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకున్నారు. రైతు కండె నాగయ్య సుమారు రూ. 40 వేల దాకా నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

టీ మీడియా, మార్చి 5, గోదావరిఖని:

సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, మహిళలకు ఓటు హక్కు తదితర డిమాండ్ల హక్కుల సాధనకై సాగిన ఉద్యమమే మహిళా దినోత్సవం అని గుర్తు చేశారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని ఐద్వా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కార్యదర్శి మహేశ్వరి మాట్లాడుతూ 12 నుంచి 16 గంటల పని దినాల నుంచి ఎనిమిది గంటల పని దినం సాధించుకునే క్రమంలో మహిళలు చేసిన అలుపెరుగని పోరాటమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అన్నారు. ప్రస్తుతం ఎక్కడో ఒకచోట మహిళలు, పిల్లలపై దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని,దీన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని పేర్కొన్నారు. భాజపా ప్రభుత్వం ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసే విధంగా మతం పేరుతో చర్యలు చేపడుతుందన్నారు. మహిళలకు వివాహ వయసు పెంచడంతో కార్పొరేట్ ప్రయోజనాలకు దోహదపడుతుందన్నారు. అంతర్జాతీయ మహిళా ఉద్యమ స్ఫూర్తితో మహిళలు ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మహిళ సమన్వయ కమిటీ కన్వీనర్ జ్యోతి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సాగర్, జిల్లా కమిటీ నాయకురాలు పైమద, రమణ, భాగ్య, పావని, శ్రీను అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా

టీ మీడియా, మార్చి 5, మహానంది:

మహానంది మండలంలోని గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ముందుగా వైసిపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పూలమాలతో ఘనంగా సన్మానించి, స్వాగతం పలికారు. మసీదుపురంలో వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రం, సిసి రోడ్లను, సీతారామాపురం ,గోపవరం గ్రామాల్లో కోటి 50 లక్షల రూపాయలతో రైతుల వ్యవసాయ సహకార కేంద్రాల గోడెన్లు, బసాపురంలో రైతు వ్యవసాయ సహకార గోడెన్, మహానంది పార్వతీపురం కాలనీలో సిఎండిఎఫ్ నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్,అబ్బీపురంలో 75 లక్షల రూపాయలతో రైతు వ్యవసాయ సహకార కేంద్ర గోడెన్, బుక్కాపురంలో 54 లక్షల రూపాయలతో నీటి ట్యాంకు లను ప్రారంభించారు. అలాగే మహానందిలోని కుమ్మరి శాలివాహన కళ్యాణ మండపం నందు మహానంది మండలంలోని జగనన్న కాలనీ లబ్ధిదారులకు, మంజూరు అయిన నివాస రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం మహానంది మండలం వైసిపి బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ రామచంద్రుడు, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాసులు, జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఈవో ఆర్ డి శివ నాగజ్యోతి, మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక విడుదల చేసిన కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, మార్చి 5, వనపర్తి బ్యూరో :

మహబూబ్ నగర్ జిల్లాలోని ఎంవిఎస్ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభకు తరలి రావాలని మాజీ మండల అధ్యక్షులు ఎండి. రహమతుల్లా గోడ పత్రిక విడుదల చేశారు.బుధవారం జరగబోయే ప్రజా దీవెన బహిరంగ సభకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మొదటిసారిగా జిల్లాకు వస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పెద్దలు ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఈ సభకు హాజరు కానున్నారని కాబట్టి యువకులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్. నల్గొండ శ్రీనివాసులు. తులసిరాజ్ యాదవ్. జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్. షబ్బీర్. ఎస్టిడి శ్రీనివాసులు. గంగాధర్. రామలక్ష్మారెడ్డి, అజ్మతుల్లా గడ్డం శీను, రఘు గౌడ్ .తదితరులు పాల్గొన్నారు

జాతీయస్థాయి కరాటే పోటీలో రామగుండం విక్టరీ షోటోకాన్ ప్రతిభ

టి మీడియా, మార్చి 5, గోదావరిఖని :

హైదరాబాద్ క్లాసిక్ గార్డెన్ లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో రామగుండం విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి 08 ప్రథమ,07 ద్వితీయ 3 తృతీయ బహుమతులతో పాటు 14 సంవత్సరాల బాలుర గ్రాండ్ ఛాంపియన్షిప్ ను సాధించారు వీరిలో కటాస్ విభాగం లో ప్రణవి ప్రథమ బి.హర్షిత, టి.సహర్ష్, అభిజయ ద్వితీయ స్పారింగ్ విభాగం లో ఈ. రాఘు,మన్వి శ్రీ ఎం.మంజునాథ, ఎండి. కైఫ్,%ూ%. హర్షవర్ధన్ లు ప్రథమ,సహస్ర, ఆశ్రిత్ సాయి ద్వితీయ స్థానాలు సాధించారు టోర్నమెంట్ లోనే ప్రతిష్టాత్మకమైన బాలుర 14 సంవత్సరాల విభాగం లో మల్లేపల్లి మంజునాథ్ గ్రాండ్ ఛాంపియన్షిప్ ను సాధించాడు. ఈ టోర్నీ కి టీమ్ కెప్టెన్ గా బోయపోతు రాము వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో మాస్టర్ ఓడ్డేపల్లి సురేష్, మిత్రులు అష్రఫ్,రేగొండ ప్రసాద్,జావేద్, సీనియర్ లు శెట్టి రమేష్, కె.సుదీష్ లు పాల్గొన్నారు.

100 రోజులు పూర్తికాక ముందే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత:కేసీఆర్

టీ మీడియా, మార్చి 5, హైదరాబాద్ :

తెలంగాణలో రోజురోజుకూ కాంగ్రెస్ పాలన దిగజారిపోతోంది.. వంద రోజులు పూర్తికాక ముందే వ్యతిరేకత వస్తోంది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా నేతలతో సమావేశమైన సందర్భంగా కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ భేటీలోనే మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డి పేరును కేసీఆర్ ప్రకటించారు. ముఖ్యులతో చర్చించి నాగర్‌కర్నూల్ అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కష్టకాలంలో పార్టీ నుంచి వెళ్తున్న వారిని మళ్లీ చేర్చుకోవద్దని పలువురు నాయకులు కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. పార్టీని వీడుతున్న వారిని మళ్లీ తీసుకునే ప్రసక్తే లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేతలు అలవిగాని హామీలిచ్చి ఆశలు రేకెత్తించారు. హామీల అమలుపై నాలుక మడతపెట్టి తిట్లకు దిగుతున్నారు. ప్రభుత్వంలో ఉన్నవారు డబ్బులు లేవని చెప్పడం సరికాదు. పాలమూరుకు ఎంతో చేశాం.. అక్కడి ఓడిపోవాల్సింది కాదు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల కాల్వలు పూర్తి చేసి నీళ్లు ఇవ్వాలి. నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల అనాలోచిత చర్య. దుష్ప్రచారాలు నమ్మి ఓట్లేసిన వారికి వాస్తవాలు తెలుస్తున్నాయి. దీర్ఘకాలిక వ్యూహంలో భాగంగా బీఎస్పీతో పొత్తు పెట్టుకున్నాం. నాగర్‌కర్నూల్ ఎంపీ రాములుకు ఏం తక్కువ చేశాం..? ఎంపీ రాములుతో పాటు ఆయన కుమారుడికి అవకాశాలు ఇచ్చాం. అవకాశవాదులు వస్తుంటారు.. పోతుంటారు. ప్రజల్లో ఉండాలి కానీ.. గెలుపు ఓటములు ముఖ్యం కాదు అని కేసీఆర్ పేర్కొన్నారు.

రేవంత్ పాలనలో రైతన్నలు, చేనేత కార్మికులకు కడగండ్లే

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టీ మీడియా, మార్చి 5, కరీంనగర్ :

డిసెంబర్ 9న అన్ని హామీలు నేరవెస్తా అని మాట ఇచ్చిన రేవంత్ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట తప్పారని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులను, చేనేతలను ఆదుకున్నామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లో కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ చీరలు నేసే పనిని చేనేతలకు ఇచ్చి పని కల్పించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అన్ని పనులను క్యాన్సిల్ చేస్తోందని ఆరోపించారు. హస్తం పార్టీ అధికారంలోకి వచ్చాక నేతన్నలు రోడ్డున పడ్డారని తెలిపారు. చేనేతలకు పని కల్పించాలని తాను మంత్రి తుమ్మలను కలిసి రిక్వెస్ట్ చేస్తే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి మహేందర్ రెడ్డి వరకూ పనులు చేయకుండా పబ్బం గడిపేస్తున్నారంటూ ఆరోపించారు.. రైతులకు నీళ్లు ఇవ్వకుండా కేసీఆర్ పై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఐదోసారి తనను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇక, మనకు అధికారం పోయిందని ఎవరు దిగులు పడొదని, .. 100 స్పీడ్?తో 10 సంవత్సరాలు ప్రయాణం చేశాం అని పేర్కొన్నారు. ఇప్పుడు కాస్త విరామం కొరకు కార్ గ్యారేజ్ కు పోయిందని, మళ్ళీ సత్తా చాటుదాం అని చెప్పుక